హాకీలో శ్రీ ప్రజ్ఞ జూనియర్ కాలేజ్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో అడ్డు రోడ్డులో ఉన్న శ్రీ ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కొలనాటి సాయిరాం హాకీ అండర్-19 విభాగంలో ప్రతిభ కనబరిచారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్- 19 జిల్లా స్థాయి హాకీ ఛాంపియన్ షిప్‌లో ప్రథమ స్థానంలో నిలవగా రాష్ట్ర స్థాయి జట్టుకు ఈ విద్యార్థి ఎంపిక అవడం జరిగింది. దీంతో కాలేజ్ యాజమాన్యం అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రాము, అధ్యాపకులు నూకరాజు, రాజు, ప్రవీణ్, ప్రకాష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి

- ఏపి మహిళా సమాఖ్య డిమాండ్

విశాలాంధ్ర - పరవాడ: విశాఖలో న్యాయ విద్యార్థిపై అత్యాచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని ఏపీ మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బూసి పరమేశ్వరి డిమాండ్ చేశారు. అత్యాచారానికి గురైన న్యాయ విద్యార్థినికి న్యాయం చేయాలని కోరుతూ ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం దేశపాత్రునిపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద మహిళలు నిరసన చేపట్టారు. బాధితులరాలికి సత్వర న్యాయం కోసం కేసును ప్రత్యేక కోర్టుకు బదలాయించాలని నినాదాలు చేసారు. ఈ సందర్భంగా పరమేశ్వరి మాట్లాడుతూ సమాజంలో ఆడ పిల్లలకు రక్షణ కొరవడిందన్నారు. ప్రేమ, పెళ్లి పేరుతో ఆడపిల్లలను వంచించే మృగాళ్లను శిక్షించడానికి నేడున్న నిర్భయ చట్టం చాలదన్నారు. ఇంకా కఠిన శిక్షలతో పటిష్టమైన చట్టాల అమలుకు ప్రత్యేక యంత్రాంగం అవసరం ఉందన్నారు. విద్యాసంస్థల్లో ఆడపిల్లల పట్ల సహచర విద్యార్థులు, పురుష సిబ్బంది ప్రవర్తన, నడవడికపై పోలీసు నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలలో ఆడపిల్లల ఇబ్బందులు నిర్భయంగా చెప్పుకునేందుకు ఆత్మీయ స్పర్శ, నైపుణ్యం కలిగిన కౌన్సిలర్ల నియామకం తప్పనిసరి చేయాలని డిమాండ్ చేశారు. న్యాయ విద్యార్థిని అత్యాచార దోషులకు న్యాయవాదులెవరు బెయిల్ పిటిషన్ వేయరాదని పిటిషన్ వేసిన న్యాయవాదిని బార్ అసోసియేషన్ నుండి బహిష్కరించాలని న్యాయవాదులకు పరమేశ్వరి విజ్ఞప్తి చేశారు. కె.లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కె.తులసి, బి.సుగుణ, కె.రమణమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

పి.ఎ.సి.ఎస్.ల కంప్యూటరీకరణ పూర్తిచేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ పనులను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో కోపరేటివ్, డిసిసిబి, ఆప్కాబ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి కంప్యూటరీకరణ పనులు పురోగతిని సమీక్షించారు. కంప్యూటరీకరణ పనులు పూర్తిచేయకపోవడం, రాష్ట్ర స్థాయి సూచీలలో వెనుకబడటంపై జిల్లా కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. కంప్యూటరీకరణ పనులలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సహకార సంఘాల సభ్యుల పూర్తివివరాలు సేకరించి కంప్యూటరీకరణ చేయాలని తెలిపారు. డేటా సేకరణ, అప్లోడ్ పనులను శుక్రవారం నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కోపరేటివ్ అధికారి ఎ.ప్రేమ స్వరూపరాణి, జిల్లా కోపరేటవ్ అకౌంట్స్ అధికారి జి.గోవిందరావు, డిసిసిబి సిఇఒ వర్మ, ఆప్కాబ్ డిపిడిఎం రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో పెదగుమ్ములూరు గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ పంచాయతీ నిధులతో మురికి కాలువల నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ పనులను మండల పరిషత్ దుర్గా శంకర్ పరిశీలించి నిర్వాహకులు పలు సూచనలు చేశారు. అంతేకాకుండా ఈ గ్రామాల్లోని కాలువలతో పాటు సిమెంట్ రోడ్డు నిర్మాణాలు కూడా మొదలవుతాయని ఏఈ వెల్లడించారు.

యాదవ కార్పొరేషన్ డైరక్టర్ 'దూళి'కి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - రాంబిల్లి: ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వంచే యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన దూళి రంగనాయకులను నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి టీడీపీ కార్యాలయంలో సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావులు మిఠాయి తినిపించి అభినందనలు తెలియజేశారు. గత 5 సంవత్సరాల పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ అధిష్టానానికి, స్థానిక నాయకులకు తన సహాయ, సలహాలు అందిస్తూ పార్టీని పటిష్ట పరచడంలో కీలక పాత్ర పోషించిన దూళి రంగ నాయకులను ప్రభుత్వం గుర్తించి, కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించినందుకు కార్యకర్తలు, అభిమానులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

సబ్ రిజిస్ట్రార్‌పై ఎమ్మెల్యే ఫిర్యాదు

విశాలాంధ్ర - కే.కోటపాడు: స్థానికుల నుండి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కే.కోటపాడు సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణపై ఉన్నతాధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సబ్ రిజిస్ట్రార్ గత రెండు నెలల క్రిందట ఇక్కడకు బదిలీపై వచ్చారు. వచ్చిన దగ్గర నుండి డబ్బులు కోసం స్థానిక డాక్యుమెంట్ రైటర్స్‌ను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ అనుమతులు లేని లేఅవుట్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్లు ఎక్కువ కమిషన్ కు ఆశపడి బల్క్‌గా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడి నుంచైనా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చన్న నిబంధనలను అవకాశంగా మలుచుకుని పెందుర్తి, సబ్బవరం తదితర ప్రాంతాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఇక్కడే చేస్తున్నారని స్థానిక రైటర్స్ ఆరోపిస్తున్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన దర ఖాస్తులన్నీ రాత్రిపూట రిజిస్ట్రేషన్లు చేపడుతున్నారని, కే.కోటపాడు దేవరాపల్లికి చెందిన వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్‌లపై కొర్రీలు వేసి పక్కన పెడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇవన్నీ ఇటీవల ఒక దినపత్రికలో రావడంతో ఎమ్మెల్యే బండారు అధికారులకు ఫిర్యాదు చేశారు.

పాత సర్వేయర్‌నే కొనసాగించండి

విశాలాంధ్ర - బుచ్చయ్య పేట: మండలంలోని తురకలపూడి సచివాలయం పరిధిలో గత ప్రభుత్వం నుండి పని చేస్తున్న సర్వేయర్‌ని వేరే చోటకి బదిలీ చేశారని గ్రామ రెవిన్యూపైన అవగాహన ఉన్న సర్వేయర్‌ని బదిలీ చేయడం తగదని తురకలపూడి మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు కోరుకొండ అప్పలనాయుడు అన్నారు. గత వారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యు సదస్సులో 290 మంది రైతులు గత ప్రభుత్వం చేసిన రీసర్వేలో జరిగిన తప్పులు సవరణ కొరకు అర్జీలు పెట్టుకున్నారని, ఇంత పెద్ద ఎత్తున రెవెన్యు సమస్య ఉన్న తరుణంలో గ్రామ రెవిన్యూ పైన అవగాహన ఉన్న సర్వేయర్‌ను బదిలీ చేయడం వలన రైతుల ఇబ్బందులు ఇంకా పెరుగుతాయన్నారు. ఈ విషయం మండల తహసీల్దార్‌కి పలు ధపాలుగా తెలిపరిచామని తక్షణమే సర్వేయర్ బదిలీ నిలిపి వేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

స్మార్ట్ మీటర్లు బిగించడం తక్షణం ఆపండి

విశాలాంధ్ర - అనకాపల్లి: వ్యవసాయ బోర్లకు, గృహాలకు, వాణిజ్య సముదాయాలకు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను తక్షణం నిలిపివేయాలని అనకాపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఆపరేషన్) జి.ప్రసాద్‌కు సీపీఐ జోనల్ కార్యదర్శి వై.ఎన్.భద్రం, మండల కార్యదర్శి చెల్లూరు నాగరాజు, సీపీఐ నాయకులు కోరుబిల్లి శంకర్రావు, శ్రీరామదాసు అబ్బులు, కొమనాపల్లి వెంకటరమణ తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలగొట్టండి అని ప్రజలకు ఆనాడు పిలుపునిచ్చిన నేటి టీడీపీ మంత్రి నారా లోకేష్ తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి స్మార్ట్ మీటర్లు బిగించడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని కూటమి నాయకులు వాగ్దానం చేసి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక 2019 సం. నుండి సర్దుబాటు చార్జీల పేరుతో వేలకోట్ల రూపాయలు పేద ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగించడంలో కుట్ర దాగి ఉందని రానున్న కాలంలో ట్రూ అఫ్ చార్జీలు (సర్దుబాటు) లాగే వసూలు చేసే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గృహ సముదాయాలు కూడా గుట్టుచప్పుడు కాకుండా ఈ స్మార్ట్ మీటర్లు బిగించి పేద మధ్యతరగతి ప్రజలను దోచుకోవాలని చూడడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. వెంటనే స్మార్ట్ మీటర్లు బిగించడం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రసాద్ మాట్లాడుతూ గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించబోమని తెలిపారు. ఆఫీసులకు వాణిజ్య సముదాయాలకు మాత్రమే బిగిస్తున్నామని వారు నిరాకరిస్తే, బలవంతం చేయమన్నారు.

ది లక్ష్మీపురం పి.ఏ.సి.ఎస్.లో సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని దామునాపల్లి గ్రామంలో గల ది లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సహకార శాఖ ఆధ్వర్యంలో 71వ సహకార వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. "సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో సహకార సంఘాల పాత్ర" అనే అంశంపై సొసైటీ సభ్యులతో ముఖ్య కార్య నిర్వహణాధికారి జి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి సొసైటీ అనకాపల్లి జిల్లా సహకార విద్యా శాఖాధికారి జి.సోమేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సంఘ సభ్యులతో సహకార గీతం ఆలపించి, ప్రమాణం చేయించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సభ్యులకు అందిస్తున్న సేవలను వివరించారు. సంఘ ఉపాధ్యక్షుడు చవితిన గోవింద్ సహకార జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, సిబ్బంది, రైతాంగం పాల్గొన్నారు.

ఇసుక స్టాక్ పాయింట్ల ఏర్పాటు టెండర్ల ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో ఇసుక రీచ్‌లు లేనందున ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, నక్కపల్లి, అచ్చుతాపురంలలో తక్కువ మొత్తంలో ఇసుక కావలసిన వినియోగదారులకు డిపోల ద్వారా ఇసుక సరఫరా చేయడానికి ప్రైవేట్ వ్యక్తులకు మినరల్ డీలర్ లైసెన్స్ మంజూరు చేయడానికి జిల్లాస్థాయి ఇసుక కమిటీ నిర్ణయం తీసుకుందని భూగర్భ గనుల శాఖ తెలిపింది. తూర్పుగోదావరి శ్రీకాకుళం జిల్లాలోని ఇసుక రీచ్‌ల నుండి ఇసుకను అనకాపల్లి జిల్లాలోని నిల్వ కేంద్రముల వద్దకు రవాణా నిల్వ చేసి, నిల్వకేంద్రం నుండి వాహనాలలో లోడ్ చేయుట కొరకు లాటరీ పద్ధతిన షీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. స్టాక్ యార్డ్‌ల ద్వారా నిర్ణయించిన ఇసుక అమ్మకపు ధర (టన్నుకు రూపాయలలో) అనకాపల్లిలో 1000, నర్సీపట్నంలో 900, చోడవరంలో 1100, మాడుగులలో 1100, నక్కపల్లిలో 800, అచ్యుతాపురంలో 1000 విక్రయించాలని ప్రకటనలో తెలిపారు. స్టాక్ పాయింట్ల నిర్వహణకు ప్రైవేట్ స్థలము 4,00 ఎకరములు (లీజు లేదా సొంతం) కలిగిన వ్యక్తులు మాత్రమే అర్హులని తెలిపారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ నిర్ణయించిన ప్రైవేట్ వ్యక్తులకు గనుల శాఖ వారు మినరల్ డీలర్ లైసెన్సు మంజురు చేస్తారని, సదరు వ్యక్తులు ప్రభుత్వ విధి విధానాలకు లోబడి పైన పేర్కొన్న ధరకు మాత్రమే ఇసుకను విక్రయించాలని పేర్కొన్నారు. స్టాక్ యార్డ్‌లు ఏర్పాటుకు 2 సంత్సరముల ఇసుక యార్డ్ నిర్వహణ అనుభవం, ఆసక్తి గల వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఇతర వివరములకు 9100688822ను సంప్రదించాలన్నారు. దరఖాస్తు నమూనాలు, లాటరి నియమ నిబంధనలు తెలుసుకోవడానికి నూకాంబిక అమ్మవారి ఆలయం రోడ్డులో ఉన్న జిల్లా గనులు భూగర్భశాఖ కార్యాలయంలో ఒక నిల్వ కేంద్రంకీ రూ.5,000/- చొప్పున జిల్లాస్థాయి ఇసుక కమిటీ పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించి ఈనెల 22 నుండి 29 మధ్యాహ్నం 1.00 గంట లోపు దరఖాస్తు పొందాలన్నారు. 25 సాయంత్రం 5.00 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. డిసెంబర్ 10 నుంచి దరఖాస్తులు పరిశీలించబడతాయని తెలిపారు.

పోలీసులు, బ్యాంకుల సమన్వయంతో సైబర్ క్రైమ్స్ నివారణ

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: పోలీసులు, బ్యాంకులు సమన్వయంతో పనిచేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని దీంతో సైబర్ క్రైమ్స్‌ను నివారించవచ్చని ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. జిల్లాలోని వివిధ బ్యాంకు మేనేజర్లు ప్రతినిధులతో సైబర్ క్రైమ్స్‌పై సమీక్షా సమావేశం జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం వలన నగదు కోల్పోతున్నారన్నారు. సైబర్ క్రైమ్స్‌లో నగదు పోగొట్టుకున్న బాధితులకు అండగా ఉండి బ్యాంకులు, పోలీసులు సమన్వయంతో సంబంధిత ఖాతాల నుండి ఇతర బ్యాంక్ ఖాతాలకు వెళ్లే నగదుకు సంబంధించి వారి సమాచారాన్ని పోలీసులకి అందివ్వడం ద్వారా బాధితులకు న్యాయం చేయవచ్చు అన్నారు. అలాగే బ్యాంకుల్లో జరిగే వివిధ నగదు లావాదేవీలు సంబంధించి 5 లక్షలు అంతకన్నా ఎక్కువ మొత్తంలో జరిగే ట్రాన్‌జాక్షన్‌పై నిఘా పెట్టాలని సంబంధిత ఖాతాదారుల వివరాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే ఆమోదించాలన్నారు. అనుమానస్పద మ్యూల్ అకౌంట్లో జరిగే లావాదేవీలపై నిఘా ఏర్పాటు చేసి వారి సమాచారాన్ని పోలీసులకు అందజేయడం ద్వారా బాధితుల నగదకు భరోసా కల్పించవచ్చున్నారు. ఖాతా దారులకు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించాలని, జిల్లా పోలీసులు ఇప్పటికే పెద్ద ఎత్తున సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బ్యాంకులు ఏటీఎం సెంటర్ల వద్ద లోపలా, బయటా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం దానికి సంబంధించిన డి.వి.ఆర్ లు సెంట్రలైజ్డ్‌గా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, సోషల్ మీడియా, సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ టి.కళ్యాణి, సైబర్ క్రైమ్ ఎస్సై బి.సురేష్ బాబు, ఐటి కోర్ సిబ్బంది, లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కె.సత్యనారాయణ, ఎస్.బి.ఐ రీజినల్ మేనేజర్ కె.జగదీశ్వరరావు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో చోద్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు. గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్, రంగవల్లిక, పోటీల్లో చోద్యం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి గెలుపొందారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పి.సత్తిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు కుందూరు నూకరాజు, ఉపాధ్యాయులు సిహెచ్‌వి రమణ, వరప్రసాద్, వాసు, బోధన, బోధన సిబ్బంది గ్రామ పెద్దలు అభినందించారు.

సబ్బవరం: పుస్తక పఠనం వల్ల పరిజ్ఞానం పెరుగుతుందని ఎంపీపీ బోకం సూర్యకుమారి అన్నారు. మండలంలోని సబ్బవరం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయం అధికారి వి. శిరీష ఆధ్వర్యంలో బుధవారం జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్స వాలకు ముఖ్య అతిథిగా ఎంపీపీ బోకం సూర్యకుమారి, గ్రామ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఎం.ఈ.ఓ లక్ష్మణరావు పాల్గొన్నారు. ఎంపీపీ భోకం సూర్యకుమారి మాట్లాడుతూ గ్రంథా లయాలు మానవ జీవన మనుగడకి విద్యాలయాలని అన్నారు. సర్పంచ్ ప్రసాదరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. ఎం.ఈ.ఓ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకొని విజ్ఞానం పెంపొందించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వై.రాము, వార్డ్ మెంబర్ కొల్లి కృష్ణ, ఉపాధ్యాయులు ప్రసాద్, కుమారి, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: ఈనెల 14న ప్రారంభమైన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం ఘనంగా ముగిసాయి. గ్రంథాల అధికారి అప్పల నాయుడు ఆధ్వర్యంలో వారం రోజులపాటు శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థినులకు ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, ఎంఈఓ రామారావు, ఇతర అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

అనంతరం ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు మాట్లాడుతూ విద్యార్థులంతా గ్రంథాలయంలో ఉన్న విలువైన పుస్తకాలను వినియోగించుకోవాలన్నారు. ఎంఈఓ రామారావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని వాటిని ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, ఈశ్వర్ కిషోర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పాయకరావుపేట శాఖా గ్రంథాలయంలో వైభవంగా ముగిసాయి. ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన వారోత్సవాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా సి.ఐ. జి.అప్పన్న, టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ పాల్గొని ప్రసంగించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులందరూ చక్కగా చదువుకోవాలని, ఎన్నో ఉన్నతమైన ర్యాంకులు సాధించాలని కోరారు. ఏం గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని గ్రంథాలయాల ద్వారానే విద్యార్థులకు పరిపూర్ణమైన జ్ఞానం అలవడుతుందని, విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం సాగించాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి రమణ, ఆర్.వి.రత్నం అచ్యుతరామయ్య, యోగా గురువులు ప్రసాద్, మూర్తి, షేక్ సలీం, ఎం.సూర్య ప్రకాష్, సీతారామయ్య, ఇంచార్జ్ గ్రంథాలయా ధికారి వామాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు వక్తలు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. చోడవరం శాఖా గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గత వారం రోజులుగా జరిగిన వారోత్సవా వారసువాల్లో- నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొంది న విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథి గా విచ్చేసిన కే కాలనీ ఎంపీపీ స్కూల్ హెచ్ఎం గొల్లు శ్రీనివాస రావు, మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు లీల, ప్రభుత్వం ఉన్నత పాఠశాల గాంధీ గ్రాం చోడవరం ఆర్ట్ ఉపాధ్యాయురాలు కె.అమ్మాజీ దేవి చేతులు మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం గ్రంథాలయ అధికారిణి జి.తిరుమల కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో గ్రంథాలయ అధికారిణి సమక్షంలో ర్యాలీ నిర్వహించారు.

వి.మాడుగుల: మాడుగుల శాఖా గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. గ్రంథాలయాధికారి యడ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో సర్పంచ్ యడ్ల కళావతి, ఉప సర్పంచ్ వరహాలు, మాజీ సర్పంచ్ సూర్యారావు, ఆర్య వైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు రొబ్బా మహేష్, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మూర్తిబాబు హాజరై విజేతలైన విద్యార్థులకు బహుమతులు అంజేశారు.

వైభవంగా సిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండల కేంద్రం యస్. రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న శ్రీ సిద్ధి వినాయక ఆలయం 12వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుండి ఆలయంకు వచ్చి పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమానికి గ్రామంలో గల భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - సబ్బవరం: మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి సబ్బవరం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తమరాన వెంకటరమణ కుమారులు మనోజ్, దినేష్ రూ.1,08116 ఆర్థిక సహాయం బుధవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా తమరాన వెంకటరమణకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్, చింతల శ్రీను, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

కైట్స్‌లో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్‌పై అవగాహన పెంచుకుంటే ఉపాధి అవకాశాలు పొందవచ్చని యూత్ సర్వీసెస్ రిసోర్స్ పర్సన్ ఎస్ఏ బాబు అన్నారు. బుధవారం కైట్స్ విద్యాసంస్థల్లో వ్యక్తిత్వ వికాసంపై సెట్విస్ సీఈఓ ఎం.సత్య పద్మ యువజన సర్వీసులు, సెట్విస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ ఎస్ఏ బాబు మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ లేక చాలామంది యువత ఉపాధి అవకాశాలు పొందలేక పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కైట్స్ కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, డైరెక్టర్స్ అడిగర్ల శంకరరావు, విల్లూరి ప్రసాద్, అధ్యాపకలు తదితరులు పాల్గొన్నారు.

సభ్యులు లేక సర్వసభ్య సమావేశం వాయిదా

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండల సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో సమావేశం వాయిదా పడినట్టు ఎంపీడీఓ ఉషశ్రీ తెలిపారు. మరలా ఎప్పుడు నిర్వహించేది తెలియపరుస్తామని ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు గమనించాలని కోరారు.

ఆధార్ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం తాటిపర్తి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని మాడుగుల ఎంపీడీవో అప్పారావు బుధవారం పరిశీలించారు. పాఠశాలకు సంబంధించి 110 మంది విద్యార్థులకు ఆధార్ సేవలు అవసరమని గుర్తించిన మేరకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెండు రోజులపాటు ఆధార్ కేంద్రం ఉంటుందన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ కు శుభాకాంక్షలు
తెలిపిన జడ్పీటీసి వెంకట గిరిబాబు

విశాలాంధ్ర-గొలుగొండ: నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు గొలుగొండ జడ్పీటిసి సుర్ల వెంకటగిరి బాబు నర్సీపట్నం క్యాంపు కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి గిరిబాబు మాట్లాడుతూ మృదుస్వభావి, జనం మెచ్చిన యువ నాయకుడు ప్రజా సేవకుడు పెట్ల ఉమాశంకర్ గణేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అదేవిధంగా ప్రజా సేవలో అంకితం అవ్వాలని ఆయన ఆకాంక్షిం చారు. మాజీ ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు ఉప సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు

గింజ దశలో వరి పంటను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-కే కోటపాడు : మండలంలో వరి పంట ఆశాజనకంగా ఉందని , అక్కడక్కడ రెళ్ళురాల్చు పురుగు కనిపిస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి సోమశేఖర్ అన్నారు. బుధవారం సింగన్న దొరపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతుల పొలాలను క్షేత్ర పరిశీలన చేశారు. గ్రామాల్లో ఆర్జీఎల్ వరి రకం వేసిన రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్ జి ఎల్ వరి రకం గింజ గట్టి పడిన దశలో రెల్లు రాల్చు పురుగు ఉధృతంగా ఉందన్నారు. దీని నియంత్రణకు పర్మి త్రిన్ మందు ఎకరాకు 250 ఎమ్మెల్ వాడాలన్నారు. గింజ కొంచెం పచ్చిగా ఉంటే బైఫెంత్రిన్ అనే మందు ఎకరాకు 500 ఎమ్మెల్ వాడాలన్నారు. దీనివల్ల రెల్లు రాల్చు పురుగుతో పాటు కంకినెల్లి ఆకుముడత కూడా నియంత్రించవచ్చు అన్నారు. రబీ కాలానికి వేరుశనగ పెసర మినుము విత్తనాలు రైతు సేవ కేంద్రాల్లో సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే పిఎం కిసాన్ పంటల భీమా గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రొంగలి నాయుడు బాబు , వెలగల పైడంనాయుడు , నారపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గొలుగొండ: నర్సీపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ పుట్టినరోజు వేడుకలును పుష్కరించుకొని గొలుగొండ మండల వైస్ ఎంపీపీ జక్కు నాగమణి మాజీ ఎమ్మెల్యే ను పార్టీ కార్యాలయంలో కలసిశుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గొలుగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ జక్కు నాగమణి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంగా తమ అందరికీ మార్గదర్శకంగా ఉండాలని అని అమె అన్నారు. రాజకీయంగా వైసిపి పార్టీని నర్సీపట్నం నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసేందుకు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులందరూ కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మల్లంపేట సర్పంచ్ పోలిరెడ్డి రాజబాబు నాగపురం సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు సర్పంచ్ కసిపెల్లి అప్పారావు పాల్గొన్నారు.

విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-నబ్బవరం: విద్యార్థులు గ్రంథాలయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి సీతాలక్ష్మి అన్నారు. మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బుధవారం గ్రంథాలయాల వారోత్సవాల నిర్వహణ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సితాలక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయం విద్యార్థులకు ఒక ఆయుధం లాంటిదని, నిరంతరం గ్రంథాలయాల సందర్శిస్తూ అనువైన ఉపయుక్తమైన గ్రంథాలను సేకరించి వాటిని విద్య కొరకు ఉపయోగించుకోవాలని, పుస్తకాల ద్వారా జ్ఞానం లభిస్తుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి శంకర్ , తెలుగు శాఖధిపతి డాక్టర్ ఎస్ సత్యనారాయణ , ఎమ్ వి రామకృష్ణ ,జాతీయ సేవా సమితి నమయకర్త డాక్టర్ గణేష్ లెక్కన తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతగా అనకాపల్లి స్వర్ణకార సంఘం జట్టు

విశాలాంధ్ర-అనకాపల్లి: శ్రీ కంచి కామాక్షి స్వర్ణకార సంఘం గాజువాక వారి అద్వర్యంలో ఈనెల 17 జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో అనకా పల్లి స్వర్ణకార సంఘం విన్నర్ (మొదట బహుమతి)గా గెలుపొందారు. ఈ టోర్నమెంట్ లో గాజువాక విజయనగరం, అనకాపల్లి, తుని, నర్సీపట్నం జట్లులు ఆడి అనకాపల్లి టీమ్ ఫైనల్ లో గాజువాక టీమ్ మీద గెలిచి టోర్నమెంట్ విజేతలు గా నిలిచారు. ఈ టోర్నమెంట్‌లో బెస్ట్ బ్యాట్స్‌మెన్ గా ముక్కాల రాజశేఖర్ నిలిచారు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కుడా ఆయనకి వచ్చింది. అలాగే బెస్ట్ బౌలర్ గా కణితి ఉమా. ఈ జట్టు కి ఆములోజు శ్రీను కెప్టెన్ గా వ్యవహరించి టీమ్‌ని ముందుకి నడిపారు. ఈ జట్టులోఎ.శ్రీను, టి.రవి, రాజా, వి.శ్రీను, కృష్ణా, శేఖర్, శివ, నాగబాబు, హరీష్, సాయి, భాస్కర్, కె.ఉమా, శ్రీనివాస్, ప్రసాద్, భార్గవ్, వేణు, జగదీష్, మోహన్ సభ్యులు పాల్గొన్నారు అనకాపల్లి స్వర్ణకార సంఘం ట్రోఫీ విజేతగా సత్కరించి, అభినం దించారు. విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కోటిపల్లి జేజిబాబు స్వర్ణకార సంఘం గౌరవ అధ్యక్షులు మత్తుర్తి గంగారాము, తణుకు రవికుమార్ కిల్లాడి శ్రీనివాసరావు దోసూరు చంద్రశేఖర పొన్నాడ పెదబాబు కొమ్మోజి గోవిందరాజు కోటిపల్లి శ్రీను పెదపాటి శీను పాల్గొన్నారు.

ల్యాండ్ ఫిల్ పనులను తక్షణమే ఆపాలి
గనిశెట్టి సత్యనారాయణ

విశాలాంధ్ర-పరవాడ: తాడి గ్రామాన్ని ఆనుకుని సర్వేనెంబర్ 116లో ప్రారంభించిన ల్యాండ్ ఫిల్ పనులను రాంకీ యాజమాన్యం తక్షణమే నిలుపుదల చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఓ వైపు కోర్టులో కేసుండగా.. మరో వైపు గ్రామస్తులు గ్రామ సభను వ్యతిరేకించినప్పటికీ ల్యాండ్ ఫిల్ పనులు చేపట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. తాడి గ్రామస్థుల ఆంధోళన నేపథ్యంలో బుధవారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేసారు. రాంకీ యాజమాన్యం చేస్తున్న అక్రమ ల్యాండ్ ఫిల్ ఆపకపోతే తాడి మరింత కాలుష్యం కోరల్లో చిక్కుకునే ప్రమాదం ఉందని ఆవేధన వ్యక్తం చేసారు. ప్రజల వ్యతిరేకతను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం కాదా అని కూటమి ప్రభుత్వాన్ని నిలదీసారు. కూటమి నేతలు రాంకీ యాజమాన్యానికి అండగా నిలుస్తారో లేక ప్రజలకి అండగా నిలుస్తారో తమ అభిప్రాయాన్ని తెలపాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. ఇప్పటికే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తాడి గ్రామం కాలుష్యానికి గురైనట్లు గుర్తించిందన్నారు. మంచినీరు సరఫరా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. రోజుకి 20లీటర్ల నీటి సరఫరాని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలతోనే చేస్తున్నారన్నారు. కానీ భూగర్భ జలాల నాశనం అవడంతో తీవ్రమైన కాలుష్యంతో ప్రజల అల్లాడుతున్నారని వెంటనే కాలుష్యాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

కష్టాల కడలిలో మత్స్యకారులు

- పేరుకే మత్స్యశాఖ - ప్రయోజనం శూన్యం
- ప్రాణాలు పణంగా పెట్టి జీవన పయనం
- చేపల వేటకు వెళితేనే గాని పూట గడవదు
- నేడు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

విశాలాంధ్ర-అచ్యుతాపురం: ఉవ్వెత్తిన ఎగిసిపడే అలలను చూస్తే ఎవరికైనా భయమేస్తుంది. కానీ వారికి అలలు దాటితేనే కడుపునిండేది . కడుపు ఆకలి తీరడం కోసం కోడి కుయ్యకు ముందే ఎగిసిపడే అలలను చీల్చుకుంటూ సముద్రంలో చేపలవేట సాగించే సమయంలో జరగరానిది జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడాల్సిందే. ప్రకృతి వైపరీత్యాలు తట్టుకొని సముద్రపు ఒడ్డున కాపురాలుంటున్నారు . చేపలు పడితే సరుకులు తెచ్చుకుంటారు లేదంటే మృత్యువుతో పోరాటం చేస్తూనే ఉంటారు . వారి జీవన పయనం చూస్తే భయానిక మైన పరిస్థితి అని చెప్పవచ్చు సముద్రంలోకి వేటకు వెళ్ళిన వారు తిరిగి వస్తారన్న గ్యారెంటీ లేని జీవనం సాగించే శ్రామికులే కడలి పుత్రులు మత్స్యకారులు కోట్లాదిమంది ప్రజలకు పౌష్టికాహారం అందిస్తున్న మత్యకారులు నేడు కష్టాల వలలో చిక్కుకొని దిక్కుతోచని స్థితిలో విలవిలాడుతున్నారు . సముద్రతీరం కాలుష్య కోరల్లో చిక్కుకోవడంతో చేపల వేట లేక , తినడానికి తిండి లేక అర్ధాకలితో అలమటిస్తూ దుర్భర జీవనం గడుపుతున్నారు . భయంకర సముద్ర కెరటాల నుండి తప్పించుకుంటూ వేట సాగించే మత్స్యకారులకు నిరాశ మిగులుతున్నది . తెల్లారింది మొదలు పొద్దుపోయేదాకా వేట సాగించిన వలలో చేపలు చిక్కడం లేదు . ప్రభుత్వాలు మారుతున్న మత్స్యకారుల తలరాతలు మారడం లేదు . మత్స్యకారుల కోసం ఏం చేశారంటే ఎవరి దగ్గర సమాధానం ఉండదు . మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫిషరీస్ సొసైటీలు దిష్టిబొమ్మలాగే మిగిలిపోయాయి . మమ్మల్ని ఎస్టీలుగా గుర్తించి మా బ్రతుకులు మార్చండి మహాప్రభో అంటూ ప్రభుత్వాలు చుట్టూ తిరిగిన పట్టించుకునే నాధుడే లేడు . స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు దాటిపోతున్న మత్స్యకారుల జీవితాల్లో మార్పులు లేవు . ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో బతుకుబండి లాగ లేక అప్పులపాలవుతున్నారు. జిల్లాలో అతిపెద్ద మత్స్యకార గ్రామమైన పూడిమడకలో పది సంవత్సరాల క్రితంవరకు తమ పిల్లలతో మత్స్య సంపదపై ఆధారపడి జీవనాన్ని ఆనందంగా గడిపేవారు . గంగపుత్రులు వేటాడి తెచ్చిన చేపలతో పూడిమడక సముద్రతీరం కలకలాడుతూ ఉండేది . అయితే ఈ ప్రాంతంలో సెజ్ రాకతో పరిశ్రమల పైప్ లైన్ నుండి తీరంలో విడుదలవుతున్న విషపూరిత రసాయన వ్యర్థ జలాలు వలన మత్స్యసంపద పూర్తిగా కనుమరుగైపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి . చేపల వేట సాగక , ఉపాధి లేక మత్స్యకారుల జీవనం దినదిన గండంగా మారింది. దీంతో మత్స్యకారులు తమ కుటుంబాలను విడిచి వలస బాట పడుతున్నారు. వలసవెళ్లి సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు అలల ఉధృతితో పడవ బోల్తాపడి చోడిపల్లి దేవుడు, చోడిపల్లి తాతయ్య గల్లంతై వారి ప్రాణాలు కడలిలో కలిసిపోయాయి. ఇప్పటికి వారి కుటుంబాలకు

ప్రభుత్వ సాయం అందరని పరిస్థితి . గల్లంతైన మత్స్యకారుల విషయమై ఫాక్ట్ ఫైండింగ్ కమిటీ (ఆర్డీవో, ఫిషరీస్ ఏడి, సిఐ) విచారణ జరిపిన ఇప్పటివరకు మృతుల కుటుంబాలకుపరిహారం (ఎక్స్ గ్రేషియా) అందలేదు . దీంతో మృతుల కుటుంబాలకు జీవనోపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు బాధితులు వాపోయారు. ఏళ్ల తరబడి బాధితుల కుటుం బాలకు సాయం అందడం లేదు. 12 సంవత్సరాల క్రితం పూడిమడక గ్రామంలో డీజిల్ బంకు ఏర్పాటు చేశారు . సబ్సిడీ కల్పిస్తారని నాణ్యమైన డీజిల్ అందుతుందని ఆశతో ఉన్న మత్స్యకారులకు నిరాశే ఎదురైంది . ఇంకా మత్స్యకారులకు దరిచేరని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎన్నో ఉన్నాయి. ఉపాధి కల్పిస్తామని, గ్రామాన్ని అభివృద్ధి చేస్తామంటూ పరిశ్ర మల యాజమాన్యం చెప్పిన మాటలను గుడ్డిగా నమ్మి ఇప్పుడు రోడ్డున పడ్డామని పూడిమడక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు . వేలాది రూపాయల వలలు , బోట్లను వదిలేసి పరిశ్రమలలో ఉద్యోగాలతో తమ తలరాతలే మారిపోతాయి అనుకున్నా మత్స్యకారులకు నిరాశే ఎదురైంది. అలాగే ఏపీఐఐసి ప్యాకేజీ చాలామందికి ఇప్పటివరకు అందక, అధికారుల చుట్టూ తిరుగుతున్న ప్రయోజనం కనిపించడం లేదని మత్స్యకారులు వాపోతున్నారు . ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని మత్స్యకారులు కోరుతున్నారు .

మెగా డిఎస్సీ ఉచిత శిక్షణ కు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

- సివిల్స్ లో ఉచిత శిక్షణ - డిడి రాజేశ్వరి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: మెగా డి.ఎస్.సి. ఉచిత శిక్షణ కు ధరఖాస్తుల స్వీకరణ గడువు నవంబరు 25వ తేదీవరకు పొడిగించినట్లు ఉచిత శిక్షణ కేంద్రం డైరెక్టర్ జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ , సాధికారిత అధికారి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు .ప్రభుత్వం వారు విడుదల చేసిన మెగా డి.ఎస్.సి. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్దులకు జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లాకు చెందిన అర్హులైన వెనుకబడిన తరగతులు (బి.సి.), షెడ్యూల్ కులాలు (ఎస్.సి.), షెడ్యూల్ తెగలు (ఎస్.టి) ఈ.బి.సి కులాలకు చెందిన అభ్యర్థుల నుండి దర ఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 25వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు. కావున అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల25వ తేదీ లోగా ఇంటి నెంబర్ 10-06-31/7, రఘురామ కాలనీ, సర్వేపల్లి రాధా కృష్ణన్ జూనియర్ కాలేజీ వీధి, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా చిరునామాలో గల కార్యాలయానికి నేరుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరములకు ఫోన్ నెం: 9885845743 కు సంప్రదించాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు 10 వ తరగతి మార్కు లిస్టు, ఇంటర్ , డిగ్రీ మార్కు లిస్టు, టి.టి.సి./బి.ఎడ్. , టెట్ లో అర్హత సాధించిన మార్కుల జాబితా కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము(తల్లిదండ్రుల వార్షిక అదాయము రూ.1,00,000/- లోపు మాత్రమే), ఆధార్ కార్డు మరియు బ్యాంకు పాస్ పుస్తకము జిరాక్స్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు జతపరచి అందజేయాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 2 నెలల పాటు ఉచిత శిక్షణ తో పాటు స్టైఫండ్ నెలకు 1500 రూపాయలు, స్టడీ మెటీరియల్ కొరకు 1,000 రూపాయలు చెల్లింపబడుతుందని ఆమె తెలిపారు.

సివిల్స్ లో ఉచిత శిక్షణ

యూపీపీఎస్సీ నిర్వహించే సివిల్స్ పరీక్షలలో ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు సంబంధించి ఉచిత శిక్షణ పొందేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా బీ సీ సంక్షేమ , సాధికారిత అధికారి కె. రాజేశ్వరి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ యూపీపీఎస్సీ నిర్వహించే సివిల్స్ పరీక్షలలో ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే బీసీ, ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులు ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. 2 ఫోటోలు, విద్యా, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, పాన్ కార్డు జత పరచి నవంబరు 24 తేది లోగా దరఖాస్తు లను ఇంటి నెంబర్ 10-06-31/7, రఘురామ కాలనీ, సర్వేపల్లి రాధా కృష్ణన్ జూనియర్ కాలేజీ వీది, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా చిరునామాలో గల కార్యాలయానికి నేరుగా దరఖాస్తు సమర్పించవలెనని తెలిపారు. మిగతా వివరముల కొరకు ఫోన్ నంబర్. 9885845743, 8247036596 సంప్రదించాలని తెలిపారు. ఈనెల. 27 న అభ్యర్థులు ఎంపిక పరీక్ష ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హత పొందిన 100 మందికి ఏపీ స్టడీ సర్కిల్, బి.సి. భవన్, విజయవాడ లో ఉచిత శిక్షణ ఇస్తారన్నారు.

పట్టుబడ్డ హుండీల దొంగ

విశాలాంధ్ర-సబ్బవరం: మండ లంలోని రాయపుర అగ్రహారం శ్రీకృష్ణుడు గుడి హుండీని గత నెల 10న చోరీ చేసిన వ్యక్తి ఎట్టకేలకు పట్టుబడినట్లు స్థానిక సిఐ పిన్నింటి రమణ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ఈ నెల 19 న తాటిపాముల శేఖర్ టీ షాప్ వద్ద శెట్టి నాయుడు (25)చిల్లర డబ్బులు ఇచ్చి పెద్ద నోట్లు ఇవ్వమని అడిగిన సమయంలో స్థానిక ఎస్సై పి. సింహాచలం తమ సిబ్బంది తో వెళ్లి పట్టుకొని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ముద్దాయి శెట్టి నాయుడు గతంలో దేవరాపల్లి మండలం కలిగొట్ల గ్రామంలో పైడితల్లి అమ్మవారి గుడిలో హుండీని చోరీ చేసినట్లు పోలీసులు విచారణలో తేలినట్లు తెలిపారు. అలాగే ఈ నెల 10 న కోడూరు మండలం వారాడ గ్రామం లో దుర్గాలమ్మ గుడి లోని హుండీని చోరీ చేసినట్లు విచారణ లో తేలిందని పోలీసులు తెలిపారు. అయితే నిందితుడు రాయపుర అగ్రహారం లో చోరీ చేసిన డబ్బును గొట్టివాడ గ్రామం వద్దకు వచ్చి, వారాడ గ్రామంలో చోరీ చేసిన డబ్బును సబ్బవరం టీ షాప్ వద్ద మార్చడానికి ప్రయత్నం చేస్తున్న సమయం లో పట్టుకున్నట్లు తెలిపారు. నిందుతుడు అనకాపల్లి గుండాల వీధి లో అద్దె ఇంటిలో నివాసం ఉన్నట్లు తెలిపారు. నిందుతుడు శెట్టి నాయుడు విజయనగరం జిల్లా వేపాడ మండలం యాతపేట స్వస్థలంగా గుర్తించామని తెలిపారు. నిందితుని వద్ద నుండి 11,554 రూపాయలు నగదు, హోండా బైక్, రెంచీ, కటింగ్ ప్లేయర్, ఐ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ
ఎంపీపీ కి పీహెచ్ సీ 104 సిబ్బంది వినతి

విశాలాంధ్ర-వంగర: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వంగర ఎంపీపీ ఉత్తరవెల్లి సురేష్ ముఖర్జీ వంగర మండల పీహెచ్ సీ 104 సిబ్బంది వినతిపత్రం అందచేశారు. బుధవారం వారు ఆయన్ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి నెల నెల సక్రమంగా జీతాలు చెల్లించక కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుందని తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనాన్ని వృథాకాకుండా చూడాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. డి. యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో 104 ఉద్యోగులు డ్రైవర్ కూనిబిల్లి శ్రీనివాసరావు డీఈవో డి.ఇందు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-జామి: మండలంలోని గజపతి నగరం నియోజకవర్గ పరిదిలోని 12పంచాయతీ లలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయని మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని విజినిగిరి గ్రామంలో సభ్యత్వ నమో దును చేపట్టారు. కార్యకర్తలు, అభిమానులు ఈసభ్యత్వ నమోదు లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనుకున్న లక్ష్యంను ముందుగానే సాదిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దనియాల

పైడిరాజు, సీనియర్ నేతలు కొమ్మినేనిశ్రీను, తాత్రాజు అప్పారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు అండగా హెరిటేజ్ డెయిరీ

విశాలాంధ్ర-సబ్బవరం: హెరిటేజ్ డెయిరీ పాడి రైతులకు అండగా ఉంటుందని ఎంపీటీసీ సీరం అప్పలరాజు అన్నారు. మండలం లోని పైడివాడ గ్రామం 10వ వార్డులో బుధవారం నిర్వహించిన హెరిటేజ్ డైరీ అవగాహన సదస్సులో పైడివాడ అగ్రహారం ఎంపీటీసీ సీరం అప్పలరాజు పాల్గొని మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ పాడి రైతులు పాలు వేస్తున్న ప్రతి రైతుకు లీటర్ కి విశాఖ డెయిరీ మీద ఎక్కువ లబ్ధి పొందేలా చేస్తూ అలాగే ఏరువాక బోనస్, సంక్రాంతి బోనస్ ఇవ్వడం చాలా ఆనందకరమన్నారు. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే పాలు పోసే రైతుకు నామినికి ఇన్సూరెన్స్ ఉచితంగా చేయించారని అన్నారు. రీజినల్ మేనేజర్ తులసి నాయుడు మాట్లాడుతూ రైతు ఎటువంటి ప్రీమియం చెల్లించ కుండానే ప్రమాదవ శాత్తు మరణిస్తే ఐదు లక్షలు సహజ మరణిస్తే 50 వేలు అందించి ఆదు కుంటామన్నారు, అలాగే పశు పోషణపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నాని, వెటర్నరీ వైద్యులు గణేష్, సెంటర్ సూపర్వైజర్ బలిరెడ్డి అప్పలరాజు, రాపర్తి కనకరాజు, రాపర్తి నాగరాజు, బర్రెడ్డి తాతబాబు, రాపర్తి కనకరాజు, పాల రైతులు పాల్గొన్నారు.

ఘనంగా బాల వికాస్ దినోత్సవం

విశాలాంధ్ర-యన్.రాయవరం: మండలంలోని అడ్డరోడ్డు తిమ్మా పురం గ్రామంలో శ్రీవిద్య పబ్లిక్ స్కూల్ వద్ద బాల వికాస్ దినోత్స వం ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్య సాయి 99వ జన్మదినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తండు లార్చన గాయత్రీ పారాయణం చేయించారు. గ్రూప్-2 విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు అడ్డరోడ్లో ఉన్న శ్రీ ఆదర్శ పబ్లిక్ స్కూల్, విశ్వశాంతి స్కూల్, నక్కపల్లి మండలం సిహెచ్ఎల్ పురం శ్రీ ప్రేమ సాయి పాఠశాల, నక్కపల్లి తేజ హై స్కూల్ నుండి విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి అప్పలనాయుడు, ఇన్చార్జ్ గణేష్, స్కిల్ డెవలప్మెంట్ ఇన్ చార్జ్ రాజశేఖర్, యూత్ కోఆర్డినేటర్ భారతి బాల వికాస్ గురువు ఎన్. వి. ఎస్. విశ్వేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ లు ఎన్. సీతారామరాజు ,ఎస్. శ్రీనివాస్, జి .శ్రీనివాసరావు సేనాపతి బాబురావు ,సుంకర సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ కి పీ హెచ్ సీ 104 సిబ్బంది వినతి

విశాలాంధ్ర-వంగర: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వంగర ఎంపీపీ ఉత్తరవెల్లి సురేష్ ముఖర్జీ వంగర మండల పీహెచ్ సీ 104 సిబ్బంది వినతిపత్రం అందచేశారు. బుధవారం వారు ఆయన్ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సందర్భంగా ఉద్యోగులు మాట్లా డుతూ తమకి నెల నెల సక్రమంగా జీతాలు చెల్లించక కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుందని తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం 50 వేలు ఖర్చుతో నిర్వహించి ప్రజా దనాన్ని వృథాకాకుండా చూడాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో 104 ఉద్యోగులు డ్రైవర్ కూనిబిల్లి శ్రీనివాసరావు డీఈవో డి.ఇందు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులు అంబలం పూజ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక సంతపేట జగన్నాథ స్వామి ఆలయం లో గల శ్రీ బాబాజీ గురుస్వామి పీఠం లో అయ్యప్ప భక్తులు అంబలం పూజ నిర్వహించారు. సుమారు ఈ అంబలం పూజలో పెద్ద సంఖ్యలో స్వామిలు పాల్గొని తమ భజన కార్యక్రమాలతో ఆలయ ప్రాంతం అంత భక్తి పరవశం లో మునిగి తెలియాడింది . సుమారు గత 50సంవత్సరాల నుంచి ఇక్కడ అయ్యప్ప స్వామి పీఠం పెట్టడం జరిగిందని . గురుస్వామి జగన్నాథ గురు స్వామి తెలిపారు . భజన అనంతరం అలహారం కూడా కమిటీ సభ్యులు నిర్వహించారు.